


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 184 బుధవారం 09-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## మేం ప్రశ్నించాకే కల్వకుర్తి నీటి విడుదల

హైదరాబాద్, జూలై 8:
సాగునీరందక అవస్థపడుతున్న లక్షలాదిమంది రైతులతో తరలివచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటేగాని ప్రభుత్వంలో చలనం రాలేదని, తాము ప్రశ్నించాకే.. కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తమపార్టీ నిలదీస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలికలేదని, ఎట్టకేలకు కల్వకుర్తి మోటార్లు ఆన్‌చేసి నీళ్లు విడుదల చేయడం బీఆర్ఎస్, కేసీఆర్ విజయమని మంగళవారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కల్వకుర్తిలా గానే.. కాళేశ్వరం మోటార్లు ఆన్‌చేసి, రిజర్వాయర్లు నింపి పొలాలకు నీళ్లు మళ్లించాలని డిమాండ్ చేశారు. కాగా.. ఉపాధిహమీ ఏపీవోలకు మూడునెలలుగా జీతాలు చెల్లించకపోవడం శోచనీయమని, మరోవైపు పారిశుధ్య కార్మికుల కూ వేతనాలు రాక గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని హరీశ్‌రావు పే ర్కొన్నారు.

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధికి రూ.303 కోట్లు

రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్

అంగీకారం: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, జూలై 8:
సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ.303 కోట్లు వెచ్చించేందుకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అంగీకారం తెలిపారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. కంటోన్మెంట్ పరిధిలో నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్లు, అభివృ ద్ధి పనుల కోసం ఎస్క్రో అకౌంట్ (ఏ పనులకైతే నిధులను జమ చేస్తారో ఆ పనులకు మాత్రమే ఆ నిధులను ఉపయోగించుకునేలా)ను ఏర్పాటు చేయాలని రక్షణ శాఖ మంత్రికి తాను రెండుసార్లు లేఖలు రాశానని వెల్లడించారు.

## బ్రిక్స్ దేశాలపై అదనపు సుంకం

డాలర్‌ను బలహీన

పరిచేందుకు బ్రిక్స్ యత్నం

అందుకే అదనపు సుంకం

భారత్‌కు మినహాయింపు ఉండదు: ట్రంప్



వాషింగ్టన్, జూలై 8: బ్రిక్స్ సభ్యదేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోమారు విరుచుకుపడ్డారు. మంగళవారం వైట్‌హౌస్‌లో జరిగిన మంత్రివర్గ సమావేశం తర్వాత విలేకరులతో మాట్లాడుతూ, తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో పలు నిర్ణయాలను వెల్లడించారు. డాలర్‌ను బలహీన పరిచేందుకు బ్రిక్స్ ప్రయత్నిస్తోందని, దానికి ప్రతిగా ఆ దేశాలపై 10% అదనపు దిగుమతి సుంకం విధిస్తానని పునరుద్ఘాటించారు. ఇందులో భారత్ కూడా ఉంటుందని, ఎవరికీ మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. "అమెరికా డాలర్ రారాజు. అది అలాగే కొనసాగుతుంది. దాన్ని సవాలు చేయాలనుకున్న వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. "అసలు బ్రిక్స్ అనేది ఏర్పాటైందే అమెరికాకు నష్టం కలిగించడానికి..! డాలర్‌ను క్షీణింపజేయడానికి..! అయితే.. బ్రిక్స్ దేశాలు అమెరికాకు నిజమైన ప్రమాదం కాదని నేను విశ్వసిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.



- కేంద్రం ఆమోదించిన 596 కోట్లు విడుదల చేయండి
- వరంగల్ విమానాశ్రయానికి ఆర్థిక చేయూత
- కేంద్ర మంత్రులు గోయల్, నడ్డాలకు సీఎం వినతి

## జహీరాబాద్ స్మార్ట్ సిటీకి డబ్బులివ్వండి

న్యూఢిల్లీ, జూలై 8 :
జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన ఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ స్మార్ట్ సిటీ అభివృద్ధికోసం జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ (ఎన్ఐసీడీఐటీ) ఆమోదించిన రూ.596.61 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్, ఇతర వసతుల కల్పనకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. హైదరాబాద్-విజయవాడ పారిశ్రామిక కారిడార్ సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఆదిభట్లలో అత్యున్నతమైన మౌలిక వసతులతో ప్రత్యేకమైన రక్షణ, ఏరోస్పేస్ పార్కును ఏర్పాటు చేసిందని, హైదరాబాద్ బెంగళూర్ పారిశ్రామిక కారిడార్‌ను ఏరో డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని, కేంద్ర ప్రభుత్వం వాటికి మద్దతుగా నిలవాలని కోరారు. తెలంగాణ అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువుల మంత్రి జేపీ నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఢిల్లీలో ఆయన్ను అధికారిక నివాసంలో కలిశారు. వర్షాకాలానికి సంబంధించి ఏప్రిల్-జూన్ మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గాను కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడంతో సాగు పనులు జోరుగా సాగుతున్నాయని, యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు.

## ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పనికిరావు

బ్రెజిల్‌లో ప్రధాని మోదీ

పాక్, చైనాలకు పరోక్షంగా చురకలు

బ్రెజిల్ అత్యున్నతపౌర పురస్కారం ప్రదానం



బ్రెజిలియా, జూలై 8 :
ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పనికిరావని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని, దాన్ని సమర్థించే వారిని భారత్, బ్రెజిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్, చైనాలను ఉద్దేశించి పేర్కొన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వాతో కలిసి మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈమేరకు స్పష్టం చేశారు. పహల్‌గాం ఉగ్రదాడి సమయంలో భారత్‌కు బ్రెజిల్ మద్దతు ప్రకటించినందుకు ఆ దేశాధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ఈ ఇద్దరు నేతలు పలు అంశాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఆరోగ్యం, ఔషధాలు, అంతరిక్షం, ఆహారం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి పలు అంశాల్లో ఇరు దేశాలు సహకరించుకోవాలని నిర్ణయించినట్లు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. బ్రిక్స్ సమ్మిట్ అనంతరం ప్రధాని మోదీ బ్రెజిలియా చేరుకున్నారు. అల్వరాదా ప్యాలెస్ వద్ద 114 గుర్రాలతో పెరేడ్ నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. కాగా ప్రధాని మోదీకి బ్రెజిల్ అధ్యక్షుడు ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ద గ్రాండ్ కాలర్ ఆఫ్ ద నేషనల్ ఆర్డర్ ఆఫ్ ద సదరన్ క్రాస్' ప్రదానం చేశారు.

## కాంగ్రెస్‌కే నష్టం?



- ప్రతిపక్షంగా ముఖ్య మంత్రిని ఉద్దేశించి మాట్లాడిన మాటలు ప్రజాస్వామ్యం మరియు ప్రజలు అంటే కెసిఆర్ అండ్ కేటీఆర్ కోకు ఉండే చులకన భావనను వ్యక్తం చేస్తోంది
- ఎన్నికల ఫలితాలు వస్తున్న సమయం లో సంతోష్ బండి తియ్యిరా అంటూ.. కనీసం ఓటమిని అంగీకరించకుండా ఫలాయణం చిత్తగించిన స్థాయి నుండి కెసిఆర్ అండ్ కో దాడులు బెదిరింపుల స్థాయికి రావడం షోచనీయం
- రేవంతు ఎక్కడికి వస్తావు చెప్పు, ప్రెస్ క్లబ్ కా జింకానా గ్రౌండ్ కా పారడైజ్ హొటల్ కా ఎక్కడికి వస్తావో చెప్పు.. మాజీ మంత్రి కేటీర్ మాటలు, ముఖ్యమంత్రిని మరీ ఏక వచనం లో స్ట్రీట్ ఫైటర్ లా


"గత పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనకు సంబంధించి జరిగిన అవినీతి కుంభకోణాలు, ఆర్థిక అరాచకంతో కూడిన నేరాల పై తెలంగాణ సబ్బండ సమాజంతో పాటు కాంగ్రెస్ లోని చురుకైనా కొన్ని శ్రేణులు తిరుగుబాటు శబ్దం చేశారు. అయితే కెసిఆర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న వ్యక్తిగతమో!లేక రాజకీయ వైరుధ్యమో.. ఏదైతేనేమి తాడెక్కేటోనీ కంటే తలదన్నేటోడు ఉంటాడని.. కెసిఆర్ కు శని కాలం దాపురించి. కెసిఆర్ పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను సీఎం రేవంత్ రెడ్డి సొంతం చేసుకున్నాడు, విరుచుక పడ్డాడు, సమయం అనుకూలించింది, కెసిఆర్ కు జై కొట్టిన జనమే ఛీ కొట్టారు రేవంతుకు జై కొట్టారు. కెసిఆర్ కుర్చీ పై రేవంత్ రెడ్డి దర్జాగా కూర్చున్నాడు.."

మిగతా 7లో...

## పారిపోవడం రేవంత్‌కు అలవాటే..

### రచ్చ తప్ప చర్చ చేయడం రాదు

- నువ్వు రాకపోతే.. డిప్యూటీ సీఎంను లేదా వ్యవసాయ మంత్రిని పంపు
- సమయం, స్థలం చెప్పు.. ఈసారి రాకుంటే కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి
- కేటీఆర్ ధ్వజం.. పార్టీ నేతలతో ప్రెస్‌క్లబ్ వద్దకు.. సీఎం కోసం కుర్చీ! - మళ్లీ ఎప్పుడో నువ్వే చెప్పు: కేటీఆర్




హైదరాబాద్, జూలై 8 :
తెలంగాణ రైతులు, నిరుద్యోగులకు ఎవరి ప్రభుత్వం ఏం చేసిందో చర్చకు రావాలన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఆ సవాల్‌ను తాను స్వీకరించగానే ఢిల్లీకి పారిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. యూరియా బస్తాల కోసం సీఎం ఢిల్లీకి వెళ్లారంటూ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని, కానీ.. ఆయన వెళ్లేది పైసల మూటలు పంచడానికని ఆరోపించారు. తొడలు కొట్టడం, రంకెలు వేయడం, సవాళ్లు విసిరి పారిపోవడం రేవంత్‌కు అలవాటేనని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

తొలి సమయం



# వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు జూలై 8**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సంతోష్ నగర్ (ఎఫ్ డీ ఓ) ఆఫీస్ నందు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాయం వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ మొక్కల వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. అవి మనకు ఆహారం, నీడ, గాలి, ఔషధం, మరియు ఇతర వస్తువులను అందిస్తాయి. మొక్కలు పర్యావరణాన్ని కూడా శుభ్రపరుస్తాయి మరియు మన జీవితాలకు ఎంతో అవసమని మొక్కలు మనకు పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, గింజలు, నూనెలు మరియు ఇతర ఆహార పదార్థాలను అందిస్తాయి. ఇవి మన శరీరానికి అవసరమైన పోషకాలను మొక్కలు కిరణజన్య సంయోగక్రియ ద్వారా కార్బన్ డయాక్సైడ్ ను గ్రహించి, ఆక్సిజన్ ను విడుదల చేస్తాయి. ఇది మన శ్వాస తీసుకోవడానికి అవసరమైన గాలిని శుభ్రపరచడంలో దోహదపడుతుందని మొక్కలు గాలిలోని హానికరమైన కాలుష్య కారకాలను మరియు విషాన్ని ఫిల్టర్ చేస్తాయి. తద్వారా గాలిని శుభ్రపరుస్తాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో మొక్కలు గాలి నాణ్యతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. చెట్లు మనకు నీడనిస్తాయి వేడి నుండి ఉపశమనం కలిగిస్తాయి మరియు వేడిగాలుల నుండి రక్షిస్తాయి. అనేక మొక్కలలో ఔషధ గుణాలు ఉన్నాయి. వీటిని వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు. మొక్కలు అనేక జంతువులు, పక్షులు మరియు ఇతర జీవులకు నివాసంగా ఉంటాయి. చెట్లు వన్యప్రాణులకు మరియు పక్షులకు ఆహారం మరియు ఆశ్రయం కల్పిస్తాయి. మొక్కల వేర్లు మట్టిని బంధించి, నేల కోతను తగ్గిస్తాయి. మొక్కలు వాతావరణాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇవి వర్షపాతాన్ని పెంచడానికి, ఉష్ణోగ్రతలను నియంత్రించడానికి మరియు గాలిని శుభ్రపరచడానికి దోహదం చేస్తాయి. మొక్కలను విరివిగా నాటి భూతాపాన్ని తగ్గించడంలో అందరూ బాధ్యతగా మొక్కలు నాటి ఈ యొక్క కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో మక్సుద్, రేంజర్ ఉపేందర్, ఫారెస్ట్ అధికారులు, ఎం.ఆర్.ఓ నరేష్, ఎం.పి.డి.ఓ శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, ఉపాధ్యక్షులు చైతన్య నాయుడు,మణుగూరు శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వైయస్సార్

## పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 8**

రెండు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర దివంగత మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దని, ఆయన్ని భగవంతునితో సమానంగా ఆరాధిస్తారని, మాటతప్పని మడమతిప్పని గొప్ప ప్రజానాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, పెద్ద బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యాకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రమాణస్వీకారం చేయగానే ఎల్బీ స్టేడియంలో ప్రజాసమక్షంలో ఉచిత కరెంటు హామీ అమలుకు తొలి సంతకం చేసిన మహా నాయకుడని కొనియాడారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా మేలైన వైద్యాన్ని అందించిన ఘనత ఆయనదని కొనియాడారు. వైయస్ పాలనలో పేద ప్రజలు అడిగిన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు లభించాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు



కనకరాజు, మైనారిటీ జిల్లా సెక్రటరీ గౌస్ పాషా, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మాజీ ఏఎంసి చైర్మన్ భూక్యా రాంబాబు, చుంచుపల్లి మండల మాజీ కున్సోత్ కిషన్, మాజీ కౌన్సిలర్లు తలుగు అనిల్, రావి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ అగర్వాల్, సుందర్ లాల్ కోరి, జయప్రకాశ్, మాధవ్ రావు, క్లాసిక్ బ్యాండ్ రమణ, హరి, జోగు ప్రదీప్, పూణేం శ్రీనివాస్, బండ వెంకటేశ్వర్లు, అయూబ్ ఖాన్, అఫ్సర్ ఖాన్, పైడా ప్రసాద్, చిమట నాగేశ్వరావు, లోసెట్టి నాగార్జున, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు మాజీ ఎంపీటీసీ రుక్మిణి, వాణి రెడ్డి, రాజలక్ష్మి, వసంత, ఆకునూరి సుప్రియ, యూత్ కాంగ్రెస్ నాయకులు గులాం మతిన్, తాటి పవన్, కసనబోయిన రామ్మూర్తి, వాంకుడోత్ శ్రీకాంత్, మద్దెల జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణ మన అందరి భాద్యత

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ - జిల్లా బాలల సంరక్షణ యూనిట్ (DCPU) సమావేశం




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 8**

జిల్లా బాలల సంరక్షణ యూనిట్ (%ణజూఖ%) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్,ఇటుక బట్టీలు మరియు షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు మరియు వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తాము అన్నారు. సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్య పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల మరియు గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు మరియు వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి,విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది మరియు హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి జయలక్ష్మి , సిపిఓ సంజీవరావు, మహిళా శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా మరియు ఐటీ కోర్ సిఐ రాము సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి

## కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 8**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ముందుగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీతో పాటు అధికారులు మరియు సిబ్బంది మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,సీఐ శివ ప్రసాద్,ఎస్సైలు పురుషోత్తం, విజయ కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రారంభమయ్యే మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం పరుచుకోవాలి

**్ఘగా ఆదీూ్ క్యాంయి న్ర్వహణకు చీన్ని ఏర్పాట్లు పూరిఖి**

**జ్లిా క్లెక్టుర్ జితఔెు వి దీాట్ట్.**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 8**

ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం లో ఈ క్యాంపులు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ క్యాంపులకు విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సందేహాలు మరియు ఆధార్ కార్డుల సవరణకు తగిన సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. కావున ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0–5 ఏళ్ల పిల్లల ఆధార్లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని వివరాలు ఆన్లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్లైన్లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి బృందం ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నందున దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆధార్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ తెలిపారు.కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, నవీకరణకు లేదా సవరణకు అవసరమైన పత్రాలను తీసుకువచ్చి తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

**- పలు అభివృద్ధి పనులు ప్రారంభం పుట్టినరోజు సందర్బంగా వనమహోత్సవం**

**- విద్యాభివృద్ధికి నేను సైతం చేయుత స్థానిక పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట జూలై 8**

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారుఈ సందర్భంగా గ్రామాలలో కొత్తగా నిర్మించిన %జజ% రోడ్లు గ్రామ పంచాయతీ భవనం మరియు %వీఖూ% పాఠశాలలో అదనపు తరగతి గదులు ప్రారంభించారు అభివృద్ధే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారుఅదే విధంగా తన పుట్టినరోజు సందర్భంగా ఆయా గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవ కార్యక్రమాలు నిర్వహించి పాఠశాల ఆవరణల్లో విద్యార్థులతో కలిసి పలు రకాల మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూపచ్చదనంతో కూడిన గ్రామీణ వాతావరణం మన ఆరోగ్యానికి భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచాలని పిలుపునిచ్చారుఅనంతరం కుడుములపాడు ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు బూట్లు తదితర అవసరమైన విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు మండల పరిషత్ ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ ఎంజీఎన్ఆర్ ఈజీఏ ఏపీవో కే.రామచంద్రరావు ఆర్.ఐ క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల ప్రగతి, సంక్షేమం

**రాష్ట్రం లో నిధులవరద జాతర అభివృద్ధి జరుగుతోంది**

**తొలి సమయం, మహబూబాబాద్ జులై 8:**



కేసముద్రం మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో వేదికపై నుంచి పంచాయతీ రాజ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ముందుగా గిరిజనుల సీతలా భవాని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో అత్యంత వైభవంగా నిధుల వరద పనుల జాతర జరుగుతుందని కొనియాడారు. రాష్ట్రంలో వేం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మహబూబాబాద్ నియోజకవర్గంలో అన్ని విధాలు అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ అంటేనే పేదల ప్రగతి ప్రజల ప్రగతి అని సంక్షేమం అభివృద్ధి పేదలను అన్ని రంగాల అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. నాడు ఇందిరమ్మ పేదల కడుపు తట్టి అందరికీ సంక్షేమ పథకాల ముఖ్య ఉద్దేశంతో పనులు చేసిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ మార్గంలో నడుస్తూ ప్రతి పేదవాడు కడుపునిండా సన్న బియ్యంతో తింటున్నారంటే దానికి కారణం మన ముఖ్యమంత్ర అన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలను తీర్చారని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు అన్నారు గతంలో ఎస్సీ ఎస్టీ బీసీ వాడల్లో కరెంటు బిల్లులు కట్టకుంటే కరెంటు కట్ చేసే వారని వారంతా చీకటిలో మగ్గిపోయారని మన ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాగానే ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్లు ఫ్రీ కరెంటు ఇస్తున్నాడని కొనియాడారు వరి వేస్తే ఉరి అన్న గత ప్రభుత్వం నేడు ప్రజా పనుల ముఖ్యమంత్రి వరి రైతులకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి కొనుగోలు చేశారన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం అదేవిధంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుంచి భారీ స్థాయిలో నిధులు ఇవ్వడం జరిగిందని అన్నారు. మహిళలు ఆర్థిక సాధికారత లభించాలంటే మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉండాలని ఇప్పటికే 25 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని ఇంకా ఈ నెలలో మిగిలిన నిధులను మంచిది చేయడమే కాకుండా వడ్డీ లేని అందించడానికి లింకేజీలను అందిస్తామని అన్నారు. కేసముద్రం మండలంలో ఇందిరా శక్తి భవనం మూడు కోట్ల రూపాయలతో నిర్మించుకుంటామని అన్నారు.

# నిరుపేదల గుండెల్లో చిరస్మరణీయుడు వైయస్ఆర్

**ట్రైకార్ చైర్మన్ డాక్టర్ తేజవత్ బెల్లయ్య నాయక్**

**తొలి సమయం మెహబూబా జూలై 8 :**

నిరుపేదల గుండెల్లో చిరస్మరణీయుడు దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అని ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బిల్లయ్య నాయక్ అన్నారు. ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో బెల్లైనాయక్ క్యాంపు కార్యాలయంలో జరిగిన వైఎస్ఆర్ జయంతి కార్యక్రమం జరిగింది ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా డాక్టర్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ..సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చిరస్థాయిగా పేద ప్రజల గుండెల్లో వైయస్సార్ గ నిలిచారని అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజా సంక్షేమమే నిదానంగా ప్రభుత్వం నడవాలని ఎన్నో పథకాలు, ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజ్ రియింబర్స్ మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, పావలా వడ్డీకే రుణాలు, వడ్డీ లేని రుణాలు, జలయజ్ఞంతో, సహా ఎన్నో గొప్ప పథకాలను తీసుకువచ్చి పథకాల అమల్లో దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు, తన పాదయాత్రతో 2004, 2009, వరుసగా రెండు సార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చిన గొప్ప నేత దిగంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సత్య మనోరమ, ఎక్స్ జెడ్పిటిసి జన్నారెడ్డి



వెంకటేశ్వర్లు,మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముంజాల రాజేందర్ గౌడ్, ఓబిసి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెన్నా సీతారాములు , ఓబీసీ సెల్ టౌన్ అధ్యక్షులు లింగాల వీరభద్ర గౌడ్, ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు తేజవార్త శంకర్ నాయక్, ఐ ఎన్ టి సి జిల్లా నాయకులు వనమాల వెంకటస్వామి, ఎస్కే యాకుబ్ పాషా మైనార్టీ సెల్ నాయకులు, ఎస్కే గఫూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొత్త యుగంధర్ రెడ్డి జిల్లా రైతు కూలీ సంఘం అధ్యక్షుడు, బోడ రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు, బోడ సుందర్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

**మంత్రులకు ఘన స్వాగతం పలికిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**తొలి సమయం తొర్రూరు జూలై 8**

మహబూబాద్ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుమ్మల నాగేశ్వర్ రావు , కొండా సురేఖ ,సీతక్క , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి పర్యటించారు..ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద వారికి ఘన స్వాగతం పలికిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి శాలువాతో ఆత్మీయంగా ఆహ్వానించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున హాజరై నాయకులను ఘనంగా స్వాగతించారు..పర్యటన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో నాయకులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. సభలో ప్రజలు పెద్దఎత్తున హాజరై తమ మద్దతును తెలియజేశారు. స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన నాయకులు, మరిన్ని ప్రణాళికలను ప్రజల సమక్షంలో ప్రకటించారు. పర్యటన మొత్తం ఉత్సాహంగా సాగింది..

## హత్యాయత్నం కేసులో ముగ్గురు రిమాండ్

**తొలి సమయం, దంతాల పెల్లి జులై 8:**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం బక్క చంద్రు తండా లో ఈ ఉదయం భార్య,భర్తల పై భూ వివాదం నేపద్యంలో గొడ్డలి,కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేసిన ఘటనలో ముగ్గురు వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు నర్సింహులపేట ఎస్ఐ సురేష్ తెలిపారు.

## వసతి గృహాలను ఆకస్మిక తనికి నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు జులై 8**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మంగళవారం జూలూరుపాడు మండలం లోని పడమటి నర్సాపురం గ్రామం లోని అశ్రమ గర్ల్స్ హైస్కూల్, పోస్టుమెట్రిక్ గిరిజన బాలికల వసతిగృహం, సుజాతనగర్ మండలం వేపలగడ్డ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారంను అందిచడంతో పాటు నాణ్యమైన విద్య మరియు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్బంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. హాస్టల్ పరిసరాల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సౌచాలయాలు శుభ్రం గా ఉంచుకోవాలని హాస్టల్ ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహర మెనూ ను పరిశీలించి పరిశీలించారు.

## పిల్లల రక్తహీనతను గుర్తించి ఐరన్ మాత్రలు ఇవ్వాలి



**తొలి సమయం మహబూబాబాద్ జులై 8:**

కృష్ణ కాలనీ నాగేంద్ర స్వామి టెంపుల్ వీధి యుపిఎస్సి నందు నిర్వహించిన మెడికల్ క్యాంపును సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్ పరిశీలించారు ఈ సందర్భంగాసబ్ యూనిట్ ఆఫీసర్ అనేక సూచనలు చేశారు, పిల్లలలో రక్తహీనతలు గుర్తించి ఐరన్ మాత్రాలను అందజేయాలని అన్నారు, స్త్రీ పురుషులలో రక్తహీనత పరీక్షలు నిర్వహించి మందులను అందజేయాలని అన్నారు అలాగే బీపీ పరీక్ష నిర్వహించి టెల్ మిస్ట్రాన్ మాత్రలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఎముకల నొప్పులు వీక్నెస్ ఉన్నప్పుడు వయసు మీద పడిన వారికి కాల్షియం మాత్రలు అందజేయాలని అన్నారు, సీజన్ లో వచ్చే వ్యాధులనుండి కాపాడాలని తెలియజేశారు ఈక్యాంపులో 40 మందిని పరీక్షించి వారికి కూడా ఉచితంగా మందులు ఇచ్చారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భవిత మరియు లలిత ఆశా కార్యకర్త సరిత లాయర్స్ కాలనీ వాసులు నాగేంద్రస్వామి వీధి కాలనీ వాసులు సిబ్బంది పాల్గొన్నారు

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు



**తొలి సమయం పెబ్బేరు**

పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తా లో అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించి, స్వీట్ ల.పంపిణి చేపట్టారు,అనంతరం అయన సేవలు కొనియాడుతూ మహా నేత రాజశేఖర్ రెడ్డి గారు బడుగు, బలహీన ప్రజలకోసం ఎన్నో పథకాలు 108 అంబులెన్సు, ఆరోగ్యశ్రీ వంటివి ప్రవేశ పెట్టారని విద్యార్థుల ఉన్నాత చదువుల కోసం పీజు రియాంబర్స్ మెంట్ పథం ప్రవేశ పెట్టారు.పేదలకు సొంతయింటి కల నెరవేరె విదంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టారని నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కూడా ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, (జూలై 8 ) :**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం సందర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూములకు వేసి ఉన్న సీల్ లను, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా,పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్**



**తొలి సమయం దంతాలపల్లి జూలై 8**

దంతాలపల్లి మండలంలో వివిధ గ్రామాలలో లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేయనైనది. ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో ఏఎంసి తొర్రూర్ వైస్ చైర్మన్ దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని దాట్ల గ్రామంలో 1 కొమ్ము ఉమ. 475002. గౌడిశాల కొమురయ్య. 525003. జంపాల భవాని. 340004. డోనికేని కిరణ్ 25000వాల్య తండా 1. బానోత్ శ్రీలత 310002. గూగులోత్ వైష్ణవి 210003. బర్మవత్ లక్ష్మీ 14000బీరిశెట్టిగూడెం. గ్రామంలో 1. విజయ 475002. సురారాపు కొమురయ్యా 23500రూపాయల సీఎం సహాయనిది నుండి చెక్కులను పంపిణీ చేశాడు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్. జిల్లా నాయకులు లింగారెడ్డి, కొమ్మినేని సతీష్. కొమ్మినేనీ రవీందర్. నియోజవర్గ యూత్ ఉపధ్యక్షులు హరికృష్ణ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న.తండ రాములు వెలిశాల శంకర్. పోన్నేటి బాలాజీ .నవీన్ రెడ్డి. కోమటి మురళి. గ్రామ పార్టీ అధ్యక్షులు గుండాల అయిలయ్య. బిచ్చు నాయక్. పడిదం లింగమూర్తి. మరియు నాయకులు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లు చిన్న వీరారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్



**తొలి సమయం దంతాలపల్లి జూలై 8**

దంతాలపల్లి మండల కేంద్రంలో ఎల్లు చిన్న వీరారెడ్డి అనారోగ్యంతో ఇటీవల స్వర్గస్తులైనందున వారి కుటుంబాన్ని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపాడు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలు

**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**తొలి సమయం పాలకుర్తి జులై 8**

పాలకుర్తి నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి..ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి , ఆయన రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. "వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన సామాన్య ప్రజల మనసుల్లో ఇంకా నిలిచేలా ఉంది. ఆయన అందించిన సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది మంది ప్రజల జీవితం మారిపోయింది. అలాంటి గొప్ప నాయకుడి జయంతిని గుర్తించుకోవడం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత, అని అన్నారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు పాలకుర్తి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్ఆర్ స్ఫూర్తితో పార్టీ కోసం సేవ చేయాలని సంకల్పం చేశారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం

- దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క
- పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ పథకం అమలు చేస్తున్నాం
- భూ సమస్యలు పరిష్కారానికి నూతన రెవెన్యూ చట్టం అమలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి






**తొలి సమయం, మహబూబాబాద్ జులై 8:**

మంగళవారం మహబూబాబాద్ జిల్లా సోమ్లాతండ,గ్రామపంచాయతీ కేసముద్రం మున్సిపాలిటి పరిధిలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య,వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ట్రై కార్ చైర్మన్ బెల్లాయ నాయక్, తదితరులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, ంహబూబాబాద్ పరిధిలో (07) పనులకు గాను అంచనా వ్యాయం 71.43 కోట్ల తో రహదారులు, పురపాలక పట్టణ అభివృద్ధి, ట్రైబల్ వెల్ఫేర్, నూతన సబ్ స్టేషన్ నిర్మాణం, శంకుస్థాపనలు,కేసముద్రం పరిధిలో (36) పనులకు గాను అంచనా వ్యాయం 223,35 కోట్లతో కేసముద్రం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ భవన నిర్మాణం, అంగన్వాడీ కేంద్రం, రహదారులు, భవనాల శాఖ, పట్టణంలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం 12 కోట్ల రూపాయలు మంజూరు, తెలంగాణ ట్రాన్స్మిషన్ నూతన సబ్స్టేషన్ నిర్మాణం, సీసీ రోడ్లు కల్వర్టులు అంతర్గత అభివృద్ధి పనులు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, నూతన గిడ్డంగుల నిర్మాణం, దేవాదాయ శాఖ ఆలయాల అభివృద్ధి పనులు, తదితర శంకుస్థాపనలు చేశారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ, జిల్లాలోని స్వయం సహాయక 11263, గ్రూపులకు 2129. లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేశారు, మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూదేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ యావత్తు ప్రపంచం ఇందిరమ్మ రాజ్యం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, రైతు భరోసా, రుణమాఫీ, వడ్డీలేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ పథకం అమలు నిధుల పెంపు, ప్రభుత్వ పాఠశాలలో కాస్మోటోకి చార్జీల పెంపు, నూతన డైట్ మెనూ అమలు, త్రాగునీరు, సాగునీరు, తదితర అనేక పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని, భూ సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వంలో ధరణి ద్వారా అనేక ఇబ్బందులు పడ్డారని ప్రస్తుత ప్రభుత్వం నూతన భూభారతి రెవెన్యూ చట్టం అమలు చేసి ప్రతి ఒక్కరి భూ సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తుందని అన్నారు, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు,జిల్లాలోని నారాయణపురం, సీతానగరం, పంతులు తండా లలో ఉన్న భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా యంత్రంగానికి ఆదేశాలు జారీ చేశారు,కేసముద్రం సభ వేదిక ప్రజా పాలనలో ప్రగతి బాట సభలో రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన విస్తృతంగా సాగుతుందని 9 రోజుల్లోనే 9000 కోట్ల రైతు భరోసా అందించి రైతు సంక్షేమానికి పెద్ద పీఠ వేషమన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో కేవలం 15 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తే మా ప్రభుత్వం 17 నెలల్లో 21 వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేసి చూపించమన్నారు. ఇక మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో అహర్నిశలు పనిచేస్తున్న ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ ముఖ్యమంత్రి సలహాదారులు ఈ రాష్ట్రంలో ఇందిరమ్మా పాలన ఏర్పడటానికి ముఖ్య భూమిక పోషించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెన్నంటి వుండిన నేత వేం నరేందర్ రెడ్డి సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వని విదంగా 200 కోట్ల రూపాయల నిధులతో రోడ్లన్నీ మంజూరు జరిగాయాన్నినేడు వ్యవసాయ ఉత్పత్తులకు అవసరం ఉన్న గిడ్డంగులను సుమారు 10 కోట్ల రూపాయలతో నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.నేడు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క100 కోట్ల రూపాయలతో కేసముద్రం మండల కేంద్రంలో 133 కెవి సబ్ స్టేషన్ 3 33 కెవి సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేసు న్నామన్నారు..రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, దళసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, సభను ఉద్దేశించి మాట్లాడారు, ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఖమ్మం పోలీస్ కమిషనర్, కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఆధార్ ప్రత్యేక కౌంటర్

**టీయూడబ్ల్యూజే ఐజేయు విజ్ఞప్తి - హామీ ఇచ్చిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం. జులై 8

ఆధార్ కార్డులో సవరణల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్యాంప్ లో జర్నలిస్టుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని మంగళవారం నాడు డియుడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆధార్ ఈడీఎం సైదేశ్ కు ఆదేశాలు ఇచ్చారు అదనపు కలెక్టర్. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ఈ మెగా క్యాంపు అనంతరం త్వరలోనే ప్రత్యేకంగా ఏర్పాటుచేసి తేదీలు తెలియజేస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సామాన్య ప్రజల కోసం ఏర్పాటుచేసిన ఈ మెగా ఆధార్ సవరణల కేంద్రంలో ఇబ్బంది పడకుండా జర్నలిస్టులందరి కోసం ఏర్పాటు చేసే తేదీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతిష్టాత్మక దేశంలోనే తొలిసారిగా ఏర్పాటుచేసిన ఆధార్ సవరణల మెగా క్యాంప్ జూలై 9 10 వ తేదీలలో జిల్లాలోని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని చేసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఉదయ్ కుమార్ తో



పాటు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

**తొలి సమయం వరంగల్ జూలై 8**

ఈ రోజు హన్మకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ముఖ్య మంత్రి సహాయం నిధి చెక్కులను లబ్ధిదారులకు 28లక్షల16వేయిల 600 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్య మంత్రి సహాయనిధి అండగా ఉంటుందని పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని కొండా మురళి అన్నారు.పేద ప్రజలకు



అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకొని ఎంతో ఇబ్బందులు పడి బయటకు వచ్చినకా ఆ పేద ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా వారికి అండగా ఉండేందుకు గాను హాస్పటల్ అయిన ఖర్చులో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఇవ్వడం జరుగుతుంది అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# నాలుగు లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలి

## వందల ఏళ్లుగా సాధించు కున్న కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 08.**
కార్మిక హక్కులను కాపాడే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లు తెచ్చిందని వాటిని వెంటనే రద్దుచేయాలని జాక్ నేతలు దేవరకొండ శంకర్, జే వెంకటేశ్వర్లు, నజీర్ అహ్మద్,అబ్దుల్ నబి, యాకుబ్ షా వలి,సారంగపాణిలు డిమాండ్ చేశారూ.సింగరేణి సివిక్, జీ సీ సీ హమాలీ, ప్రైవేటు ట్రాన్స్పోర్ట్, మున్సిపల్, జీపీ, ఐ కే పి అడ్డా మీటింగులు,ప్రదర్శనలు, నిర్వహించిన అనంతరం తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎం డి ఓ గార్లకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. విస్తృత సమావేశాలలో వారు పాల్గొని మాట్లాడుతూ నాలుగు లేబరుకోడ్లు కార్మికులకు వురితాళ్ళని ఒకవైపు ప్రబుత్వరంగాన్ని ప్రయివేట్ వాళ్లకు దారదత్తం చేస్తూ మరోవైపు కార్మిక హక్కులను కాలరాస్తు ప్రభుత్వ రంగాన్ని,బొగ్గు బ్లాకులు మొత్తాన్ని ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టే కుట్రలు చేస్తున్నారంటూ వారు విమర్శించారు. దానీ అమలు ఆంధ్రా లో మొదలయిందని తెలంగాణాలో సన్నాహాలు మొదలు పెట్టారని దానికి అనుగుణంగానే ప్రభుత్వ కదలకలు ఉన్నాయని వారు అన్నారు. ప్రభుత్వరంగంలో ఉన్న సింగరేణి సంస్థ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతికార్మికుడిపై, ప్రజలపై బాధ్యత ఉన్నదని దానికోసం జులై 9 న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని ప్రభుత్వాలకు కార్మిక శక్తిని చూపించాలని వారు పిలుపునిచ్చారు. దేశానికి అన్నం పెట్టే రైతులు ,కార్మికుల పొట్టగొడుతూ వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలు చేస్తూ మూడు వ్యవసాయ చట్టాలు తెచ్చారని రైతాంగం వీరోచితంగా 400 రోజులు పైబడి ఢిల్లీని దిగ్బందించి పోరాడి వాటిని రద్దు చేసుకున్నారని అదే స్ఫూర్తితో కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, సీపీఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, ఎస్ కే ఎం జిల్లా నేత, తుపాకుల నాగేశ్వరరావు,రాంసింగ్, రాసుద్దీన్, తాళ్లూరి కృష్ణ, మోజెస్, కొండపల్లి శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, రావూరి ఉపేందర్ రావు కార్మికులు పాల్గొన్నారు.

# జనం గుండెల్లో చిరస్థాయి గా నిలిచిన మహానాయకుడు

## డా వైస్ రాజశేఖరరెడ్డి జయంతి పాల్గొన్న మేకల మల్లిబాబు యాదవ్



**తొలి సమయం, ఇల్లందు.జులై, 08.**
రాజకీయాలు వర్గాలకతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం అందించి జనం గుండెల్లో మహా నేతగా, చిరస్థాయిగా ఒక దేవుడిగా, పేద ప్రజల పెన్నిధిగా నిలిచిపోయిన మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ,మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు.
డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో వేడుకలు మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పండితాపురం బస్టాండ్ సెంటర్ లోఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం ను శుభ్రపరచి, కొత్తగా రంగులు వేయించి అలంకరణ చేయడం జరిగింది. మంగళవారం నాడు జరిగిన జయంతి సందర్భంగా మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. తదనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య స్వీట్లు పంచారు . ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలించిన కాలం స్వర్ణ యుగము గా నిలిచిపోయిందని, వారు ప్రవేశపెట్టిన పథకాలు దేశ చరిత్రలో అంతకుముందు ఎవరు ప్రారంభించలేదని, 108 ,104, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్తు రూపాయికి కిలో బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, జల యజ్ఞం కార్యక్రమంలో 86 ప్రాజెక్టుల నిర్మాణం లాంటి సంక్షేమ పథకాలు ఈ దేశానికి స్ఫూర్తిగా నిలిచిపోయాయని, ఆ పథకాలను దేశమంతటా కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా కొనసాగించడం జరిగిందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. 2003 వరకు వరుస ఓటములతో ఉన్న కాంగ్రెస్ పార్టీని నట్ట నడిమి ఎండను సైతం లెక్కచేయకుండా దాదాపు 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, కరువు తో అల్లాడుతున్న ప్రజలను, నిరుద్యోగ వ్యవస్థను, విద్యుత్ సమస్యతో అల్లాడుతున్న రైతులను, డబ్బులు లేక ఉన్నత చదువు చదవలేని విద్యార్థులను, ఉండటానికి ఇల్లు లేని నిరుపేదలను చూసి చలించి పోయిన ఆ మహానుభావుడు కాంగ్రెస్ పార్టీకి తాను ఒక్కడే అంతా అయి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో కేంద్రంలో, వరుసగా రెండుసార్లు గెలిపించి ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా అధికారంలోకి వచ్చిన తక్షణమే రైతులకు ఉచిత విద్యుత్తు ఫైల్ పై సంతకం పెట్టిన జనహృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. వైయస్సార్ పాలన కు ముందు ఏడు సంవత్సరాల పాటు వర్షాలు లేక కరువు కాటకాలతో అల్లాడిపోయిన మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజన్న కాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండి రైతులు కూలీలు సంతోషంగా జీవించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, మద్దినేనిబాలగోపాల్, దొడ్డ శ్రీనివాస్, భూక్యా నాగేంద్రబాబు పాడిబ%శీ%డ్ల ప్రసాదు, చల్ల మల్లయ్య ఎస్కే రబ్బానీ పాషా జక్కంపూడి వెంకటేశ్వర్లు, నాగండ్ల జగ్గయ్య మొగిలి శ్రీను గుగులోత్ రవి, మేకల లక్ష్మీనారాయణ, బాదావత్ నాగరాజు, శీలం పుల్లయ్య జలగం శ్రీను, రాయల నాగ శంకర్ గుగులోత్ కిషన్ కొమ్మినేని అప్పారావు, బండి ఎల్లయ్య, బి దాన్య, గుగులోత్ కిషన్, హరిదాసు బొగ్గరపు రామచంద్రయ్య, బండి నాగేశ్వరరావు మరియు తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా వైయస్ఆర్ జయంతి వేడుకలు

## వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఎ . ఎం.సి. చైర్మెన్ ఘన నివాళి.



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 08.**
జయంతి వేడుకలలో అధిక సంఖ్యలో పాల్గోన్న ఇల్లందు మండల కాంగ్రెస్ శ్రేణులుఇల్లందు మండలం బాలజీనగర్ గ్రామ పంచాయితి అజాద్ నగర్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్రపధేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు,దివంగత నేత,ప్రియతమనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సంధర్భంగా ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు వైయస్ఆర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరితో కలిసి కేక్ కట్ చేసిన ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు,మండలం మాజీ ఎంపిపి చీమల నాగరత్నంజాని,నాయకులు తాటి భిక్షం,క్రిష్ణ ప్రసాద్,చెన్నూరి క్రిష్ణ,మండల కార్యదర్శి అరెం కిరణ్, ధనసరి రాజు,యూత్ కాంగ్రెస్ నియోజ కవర్గ ఉఫాధ్యక్షులు ఈసం లక్ష్మణ్, దండుగుల ఆనంద్,బాలాజి నగర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూనెం మధు,%వాదీజ% సెల్ మండల అఅధ్యక్షుడు గగడదాసు వెంకటేశ్వర్లు,రుద్ర రామస్వామి,గూడా బాబురావు, అరుకాల రాజయ్య,చాట్ల భాగ్యమ్మ,రాయిశెట్టి పోశం,వంగూరి నాగమ్మ, టైసర్,క్రిష్ణమోస్త్రీ,భుక్యా వీరన్న,ధల్ సింగ్,కోరం నాగేష్,చీమల విజయ, గుగులోత్ నిర్మల తదితరులు పాల్గోన్నారు

# ఎఫ్ఆర్ఎస్ విధానంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు నమోదు చేయాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**- హనుమకొండ బాసిత్ నగర్ పాఠశాల, ఎంఆర్సీ, భవిత కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**



**తొలి సమయం వరంగల్ జూలై 8**
హనుమకొండ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు నమోదును ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం-ఎఫ్ఆర్ఎస్ విధానంలో తప్పనిసరిగా చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లోని బాసిత్ నగర్ ఉన్నత పాఠశాల, వడ్డేపల్లి లోని మండల రిసోర్స్ సెంటర్ (ఎంఆర్సి), భవిత కేంద్రం(ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రం)ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.బాసిత్ నగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు, ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల ముఖ గుర్తింపు నమోదు, పాఠ్య, రాత పుస్తకాలు, యూనిఫాం ల గురించిన వివరాలను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండుతున్న వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. మెనూ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంట చేసేందుకు గ్యాస్ కనెక్షన్ తీసుకున్నారా అని నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతులను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు తప్పనిసరిగా విద్యార్థుల నమోదు ఎఫ్ ఆర్ ఎస్ విధానంలో చేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. అనంతరం వడ్డేపల్లి లోని మండల విద్యా వనరుల కేంద్రం ( ఎంఆర్సి), ప్రత్యేక అవసరాల గల పిల్లల వనరుల కేంద్రం.. భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఎమ్మార్సీలో పనిచేస్తున్న సీఆర్పీల గురించిన వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు, కావాల్సిన వనరులు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ వివరాలను ఎంఈవో నెహ్రూ, సీఆర్పీలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మార్సీలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీలు ప్రభుత్వ పాఠశాలలల్లోని విద్యార్థుల హాజరు నమోదు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ గురించిన వివరాలను విద్యాశాఖ ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ల వారిగా ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆ కేంద్రంలోని విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజనం, ఆరోగ్యపరమైన విషయాలు, కేస్ డైరీ నమోదు గురించి కలెక్టర్ హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిత కేంద్రంలోని చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. భవిత కేంద్రం చిన్నారుల వివరాల కేసు డైరీ నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తోటకూరి సీతమ్మకు ఘనంగా నివాళులు



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 08.**
కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో ఈరోజు అకాల మరణం చెందినతోటకూరి సీతమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి . కామేపల్లి మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి ,కామేపల్లి మండల నాయకులు ,మండల టీం కార్యక్రమంలో పాల్గొని అకుటుంబాన్ని పరామర్శించడం జరిగినది.

# బొడ్డుపల్లి సోమయ్య పార్థివ దేహానికి నివాళి అర్పించిన ప్రభుత్వ విప్

## డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్




**దంతాలపల్లి తొలి సమయం జులై 8 2025:** దంతాలపల్లి మండలం ,బొడ్లాడ గ్రామానికి చెందిన కీ.శే. బొడ్డుపల్లి సోమయ్య పార్థివ దేహానికి ఇవాళ గ్రామంలో ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ "బొడ్డుపల్లి సోమయ్య గ్రామ అభివృద్ధికి,సామాజిక సంక్షేమానికి నిరంతరంగా పాటుపడిన వ్యక్తి.ఆయన సాధారణ ప్రజల హక్కుల కోసం నిరంతరంగా పోరాడిన ప్రజాసేవకుడు. ఆయన మృతి గ్రామానికి తీరనిలోటు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ,ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ,నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలన అంటేనే పేదలకు గుండె చప్పుడు

## రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**తొలి సమయం వరంగల్ జూలై 8**
మహబూబాబాద్ ఇందిరమ్మ పాలన అంటేనే పేదలకు గుండె చప్పుడు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదలకు గుండె చప్పుడు అని ప్రతి పేద వాని కడుపు నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించామని... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పేదలకు సన్న బియ్యం అందిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నామని మంత్రి సురేఖ అన్నారుకేసముద్రం మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో వేదికపై నుంచి రాష్ట్ర అటవీ దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ మాట్లాడుతూ... రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో ప్రజల గురించి కానీ ప్రజల సమస్యల గురించి కానీ పట్టించుకున్న పాపాన పోలేదని, కెసిఆర్ కుటుంబ మాత్రమే కోట్లు దండుకుని కోటీశ్వరులు అయ్యారని చెప్పారు. పేదలు మాత్రం ఎలా ఉన్నారు అలానే ఉన్నారని వాపోయారు. 17 నెలల క్రితం వచ్చిన ప్రజా సంక్షేమ ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి సంక్షేమ పథకం అందుతుందన్నారు. అదేవిధంగా కేసముద్రం మండల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న వేం నరేందర్ రెడ్డి లాంటి నాయకుడు దొరకడం ఈ ప్రాంత అదృష్టమని చెప్పారు. ఆయన ముఖ్యమంత్రికి దగ్గరగా ఉండి కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**తొలి సమయం వరంగల్ జూలై 8**
హనుమకొండ వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం సందర్శించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూములకు వేసి ఉన్న సీల్ లను, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా, పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే

## ఎంపీ రవిచంద్ర




**తొలి సమయం వరంగల్ జూలై 8**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,తలసాని శ్రీనివాస్ యాదవ్,వీ.శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్,కోతి కిశోర్ గౌడ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు సుమిత్రా ఆనంద్,జేడీప్ మాజీ ఛైర్ పర్సన్ తుల ఉమ,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులతో కలిసి తెలంగాణ భవన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారుబీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కామారెడ్డి బహిరంగ సభలో,ఎన్నికల ప్రచారంలో,మేనిఫెస్టోలో బీసీలకిచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు.అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత,ఆ రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల నాయకులు ఐకమత్యంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 69% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంట్ ద్వారా చట్టం చేయించుకోవడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.అదే మాదిరిగా తెలంగాణలో కూడా రిజర్వేషన్స్ అమలునకు బాధ్యతగల ప్రతిపక్షంగా తమ పార్టీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలకులు,నాయకత్వంపై మరింత వత్తిడి పెంచుతూనే ఉంటామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీకి లోకసభలో 100 మంది సభ్యులు ఉన్నారని, ఇండియా కూటమి ఏంపీలతో కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిని తీవ్రతరం చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ కోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడితే తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మార్గ నిర్దేశనంలో సంపూర్ణ మద్దతునిస్తామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.కాంగ్రెస్ బీసీలకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మంత్రిమండలిలో కేవలం మూడంటే మూడు పదవులు మాత్రమే ఇవ్వడం తీవ్ర విచారకరమన్నారు.మున్నూరుకాపు,యాదవ, ముస్లిం, లంబాడీ, కురుమ,చాకలి కులాల వారికి మంత్రివర్గంలో చోటివ్వకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ పాలకులను గట్టిగా నిలదీయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.జనాభా దమాషా ప్రకారం చూస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 12 మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉండే అన్నారు.కామారెడ్డి డిక్లరేషన్,బూటకపు హామీలు, కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చాక,వాటిని నెరవేర్చలేక "డైవర్షన్ పాలిటిక్స్"చేస్తున్నారని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పాలకులపై మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, ఇందుకోసం కాంగ్రెస్ పాలకులు కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ సాధించుకునేందుకు ఇదే సరైన సమయమని, ఇందుకు బీసీ కులాల వారందరం కూడా మరింత ఐక్యతతో, పోరాడుదామన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా కూడా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం బాధాకరమని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

# శిక్షణ సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ పర్వతగిరి జులై 8**

కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణ పొంది మహిళలు, ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందాలనిజిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు.పర్వతగిరి మండల కేంద్రంలో మదర్ తెరిసా మండల సమాఖ్య ఆధ్వర్యంలో నాబార్డ్ వరంగల్ వారి సహకారంతో గ్రామాల మహిళలకు వారం రోజులుపాటు నిర్వహించే కృత్రిమ ఆభరణాలు తయారు చేయడంలో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణను సద్వినియోగం చేసుకొని,తమ స్వంతంగా ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు.గ్రామీణ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులు కావడానికి ఇది ఒక మంచి మార్గమని అన్నారు.ఆభరణాల నమూనాలను ఎలా రూపొందించాలో మరియు వివిధ పదార్థాలను ఉపయోగించి ఆభరణాలను ఎలా తయారు చేయాలో కూడా నేర్పిస్తారని అన్నారు.శిక్షణ పొందిన వారికి, తమ ఉత్పత్తులను ఎలా విక్రయించాలో కూడా సూచనలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈవో రామిరెడ్డి, ఎల్డీఎం రాజు, డీఈవో జ్ఞానేశ్వర్ జర్నలిస్టు బరిగెల శివ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలోని 118 ప్రభుత్వ విద్యా సంస్థల్లో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహణ

**విద్యార్థుల్లో మానసిక దృక్పథాన్ని పెంపొందించడానికి స్ఫూర్తి కార్యక్రమం**

**ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులకు అవగాహన కల్పన**

**తొలి సమయం వరంగల్ జులై 8**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారి ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు గత విద్యా సంవత్సరం నుండి స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది.యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్న అంశాల ఆధారంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదచే ప్రత్యేకంగా స్ఫూర్తి కార్యక్రమం రూపొందించడం జరిగింది. స్ఫూర్తి కార్యక్రమాల్లో భాగంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులలో జీవిత నైపుణ్యాలు, విద్యతో పాటు ఈ వారం స్ఫూర్తి కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆర్థిక అక్షరాస్య పై విద్యార్థుల్లో కల్పించేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకుజిల్లాలోని 118 ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జిల్లాస్థాయి మండల ప్రత్యేక అధికారుల,సంబంధిత విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో అనుభవం కలిగిన విశ్రాంత అధ్యాపకులు, బ్యాంక్ అధికారులు, జర్నలిస్టులుస్ఫూర్తి కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థుల్లో ఎదురయ్యే సమస్యలు, పోటీ తత్వం, ఒత్తిడిలో సమయం స్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంచుకోవడంతో పాటు విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత పై డబ్బులు ఎలా నిర్వహించాలో, బ్యాంకింగ్ వ్యవస్థ నిర్వహణ,బడ్జెట్ ఎలా వేయాలో, పొదుపు ఎలా చేయాలి, అప్పులు ఎలా తీర్చాలి, తెలివైన పెట్టుబడులు ఎలా పెట్టాలి,ఆర్థికంగా సురక్షితంగా ఉండటానికి ఆర్థిక అక్షరాసత్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు.మంగళవారం జిల్లావ్యాప్తంగా నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమాల్లో దుగ్గొండి మండలం నాచినపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొనగా,శంభునిపేట తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో



అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రాయపర్తి లోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, 13 మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలో పూర్తి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు హార్థిక అక్షరాస్యతతో పాటు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో నేను డబ్బును తెలివిగా ఉపయోగిస్తానని, క్రమం తప్పకుండా పొదుపు చేస్తానని మరియు ఆర్థిక మోసాల నుండి నన్ను నేను రక్షించుకుంటానని, బాధ్యతాయుతమైన మరియు తెలివైన పౌరుడిగా ఎదగడానికి నాకు సహాయపడే అలవాట్లను నేను పెంచుకుంటానని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమాల్లో డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి జడ్పీ సీఈఓ రామిరెడ్డి జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ దాసరావు లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, బరిగెల శివ, మండల ప్రత్యేక అధికారులు,ప్రాధానోపాధ్యాయులు, విశ్రాంత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు.సిపిఎం మండల కార్యదర్శి ఇసంపేల్లి



**సైదులు . నెల్లికుదురు తొలి సమయం జూలై 8:** నెల్లికూదురు మండలం మునిగలవీడు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం. సిఐటియు. కెవిపియస్.రైతు సంఘం. అద్వర్యంలో జూలై 9న దేశవ్యాప్తంగా జరగబోయే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపేల్లి సైదులు పాల్గొని మాట్లాడుతూ, ధరల పెరుగుదలను, నియంత్రించాలని ఆహారం మందులు వ్యవసాయం పనిముట్లు, ఎరువులు మరియు యంత్రాలు వంటి ముఖ్యమైన వస్తువులపై జిఎస్టిని తొలగించాలి ,ఆహార భద్రత చట్టాన్ని హామీ ఇవ్వాలి, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ విభాగాల ప్రైవేటీకరణను ఆపాలి ,రైతు వ్యవసాయ కూలి కార్మికుల హక్కులు, కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విదానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెను, జయప్రదం చేయుటకు ,ప్రజలు ,రైతులు ,కార్మికులు, అసంఘటిత కార్మికులు అదిక సంఖ్యలో పాల్గొన్నాలని ఈకార్యక్రమంలో, యాకుబ్ విరలక్ష్మీ వెంకటమ్మ, కౌసల్య సునీత, భవానీ వెంకన్న, మారబోయిన శ్రీనివాస్ ,చంద్రయ్య , మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ జులై 8**

జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల సంక్షేమమే ధ్యేయంగా ఈనెల 1 నుండి 31వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా 11వ విడతఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాల కార్మికులు భిక్షాటన వెట్టిచాకిరీల నుంచి చిన్నారులకు విముక్తి కల్పించి వారికి పునరావతం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాలు, హోటళ్లు, పరిశ్రమల్లో పనిచేస్తున్న బాల కార్మి కులను గుర్తించి వారిని బాలసదనంలో చేర్పించాలన్నారు. 14 సంవత్సరాల్లోపు పిల్లలతో పని చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. మార్కెట్, ఇటుకల తయారీ, స్టోన్ కంపెనీలు, క్రషర్ కంపెనీల్లో పనిచేస్తున్న బాలకార్మికులను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలని, ఆ దిశగా బాలల రక్షణకమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. బడికి దూరంగా ఉన్న పిల్లలు, మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఏనుమాముల మార్కెట్ ప్రాంతంలో మార్కెటింగ్, కార్మిక శాఖల అధికారులు సర్వే నిర్వహించి కార్మికుల పిల్లలను గుర్తించి వారి మాతృభాషలో విద్య నేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో జులై 1వ తేదీ నుండి నేటి వరకు 30 మంది బాల కార్మికులను రక్షించి వారిని శిక్షించే ఇప్పించడం, పునరావాసం కల్పించడం జరిగిందని అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి జడ్పీ సీఈఓ రామిరెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు , విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ వసుధ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, చైల్డ్ లైన్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కార్మిక సంఘాల భారత్ బంద్



**మంథని జులై - 08** : కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తూ పది కార్మిక సంఘాలు, అనుబంధ సంఘాల ఐక్యవేదిక నేడు జూలై 9న భారత్ బంద్ కు పిలుపు నిచ్చినది. బ్యాంకింగ్, పోస్టల్, ఇన్సూరెన్స్ వంటి రంగాలకు చెందిన వారు బంద్ లో పాల్గొననున్నారు. రైతులతో కలిపి 25 మంది పాల్గొంటారని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నేత తెలిపారు. 10 ఏళ్లుగా వార్షిక కార్మిక సమావేశం పెట్టకుండా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు.

# కాంగ్రెస్ కే నష్టం?




- ప్రతిపక్షంగా ముఖ్య మంత్రిని ఉద్దేశించి మాట్లాడిన మాటలు ప్రజాస్వామ్యం మరియు ప్రజలు అంటే కెసిఆర్ అండ్ కేటీఆర్ కోకు ఉండే చులకన భావనను వ్యక్తం చేస్తోంది
- ఎన్నికల ఫలితాలు వస్తున్న సమయం లో సంతోష్ బండి తియ్యిరా అంటూ.. కనీసం ఓటమిని అంగీకరించకుండా ఫలాయణం చిత్తగించిన స్థాయి నుండి కెసిఆర్ అండ్ కో దాడులు బెదిరింపుల స్థాయికి రావడం షోచనీయం
- రేవంతు ఎక్కడికి వస్తావు చెప్పు, ప్రెస్ క్లబ్ కా జింకానా గ్రౌండ్ కా పారడైజ్ హెూటల్ కా ఎక్కడికి వస్తావో చెప్పు.. మాజీ మంత్రి కేటీర్ మాటలు, ముఖ్యమంత్రిని మరీ ఏక వచనం లో స్ట్రీట్ ఫైటర్ లా

**"గత పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనకు సంబంధించి జరిగిన అవినీతి కుంభకోణాలు, ఆర్థిక అరాచకంతో కూడిన నేరాల పై తెలంగాణ సబ్బండ సమాజంతో పాటు కాంగ్రెస్ లోని చురుకైనా కొన్ని శ్రేణులు తిరుగుబాటు శబ్దం చేశారు. అయితే కెసిఆర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న వ్యక్తిగతమో!లేక రాజకీయ వైరుధ్యమో.. ఏదైతేనేమి తాడెక్కేటోనీ కంటే తలదన్నేటోడు ఉంటాడని.. కెసిఆర్ కు శని కాలం దాపురించి. కెసిఆర్ పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను సీఎం రేవంత్ రెడ్డి సొంతం చేసుకున్నాడు, విరుచుక పడ్డాడు, సమయం అనుకూలించింది, కెసిఆర్ కు జై కొట్టిన జనమే ఛీ కొట్టారు రేవంతుకు జై కొట్టారు. కెసిఆర్ కుర్చీ పై రేవంత్ రెడ్డి దర్జాగా కూర్చున్నాడు.."**

తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జూలై 8: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు కావస్తోంది,ప్రజలు ఏదైతే కోరుకొని సీఎం రేవంత్ రెడ్డికి పట్టం కట్టారో.. అది నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారు, అని సీఎం రేవంత్ రెడ్డి పై ఆరోపణలు ఊపుఅందుకున్నాయి కెసిఆర్ ను చిప్పకూడు తినిపిస్తానన్నారు. ఊచలు లెక్కబెట్టిస్తానన్నారు, గుడ్డలు ఊడబీకి ఉరికిస్తాన న్నారు. సంసారాల ముచ్చట్లు నీకెందుకురా చిల్లరవెదవ అన్నారు, వాళ్ళను జైలుకు పంపిస్తారని, ఆ దృశ్యం చూడాలని జనం కన్నులు కాయలు కాచేలా ఎదురుచూసారు.సుమారు సంవత్సరన్నర పాలన లో కాంగ్రెస్ ప్రభుత్వం మరియు సీఎం రేవంత్ రెడ్డి పై ప్రజలు ఊహించిన పనికి స్వీకారం చుట్టలేదు కదా అసలు వాళ్ళు జైలుకు పోవడం అనే ముచ్చట ఉత్తనీటి మూట అనే భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజల విశ్వసనీయతను మెల్లమెల్లగా కాంగ్రెస్ తో పాటు సి ఏం రేవంత్ రెడ్డి కోల్పోతున్నారు, అనే అనుమానాలకు తావిస్తోంది

**ఒరే సంతోష్! బండి తియ్యిరా..**

ఎన్నికల ఫలితాల సమయంలో ప్రజలకు కావలసిన డబ్బు మాంసము, మద్యం డబ్బులు పంచడానికి అధికార దుర్వినియోగము. ప్రత్యర్ధుల ఎత్తులు చిత్తులు చేయడానికి ట్యాపింగ్ మోసం మొదలైన ప్రయోగాలన్నీ చేసారు గెలువడానికి కావలిసిన అన్ని జిత్తులు ఎత్తులు వేసిన, కేసీఆర్ ను ప్రజలు తిరస్కరించారు అనేది ఒప్పుకోవాలి,ఎన్నికల ఫలితాలు వస్తున్న సమయంలో ఓటమిని వినే సహనం లేక ఒరే సంతోష్ బండి తియ్యిరా అని కెసిఆర్ ఫలాయణం చిత్తగించిన సందర్బం మొత్తం తెలంగాణ మీడియా, సమాజం గమనించి విస్తుపోయింది ఆ దశ నుండి కేటీఆర్ అండ్ కో మీడియా సంస్థల పై దాడుల స్థాయి వరకు రావడంతో సి ఏం రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పై ప్రజలు ఉంచిన నమ్మకం సన్నగిల్లుతోంది అనడానికి నిదర్శనంగా నిలుస్తోంది. అదేవిదంగా నాటకీయ బూతులకు ఇరుపక్షాలు కూడా చిల్లర మాటలకు తెర తీశారు, మరీ బూతుల నేపథ్యంతో డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయి.

**ఇదే సమయం లో కెసిఆర్ అండ్ కో మాటల తూటాల తో రేవంత్ రెడ్డి గ్రాఫ్‌తో పాటు కాంగ్రెస్ గ్రాఫ్ కూడా పడిపోతోంది..**

ముఖ్యమంత్రి ని మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడే తీరు తో మచ్ ఫిక్సంగ్ రాజకీయాలు అనే అనుమానాలు ఎవ్వరికైనా రాక మానదు.. రేవంత్ రెడ్డి చర్చలకు సిద్ధమా! ప్రెస్ క్లబ్ కు వస్తావా, పరడైస్ హెూటల్ కు వస్తావా అంటూ ఏక వచనం లో మాట్లాడిన మాటలు, చిల్లరగాడు, పొట్టోడు,తెలివి లేనోడు, కెసిఆర్ వెంట్రుక పీకలేడు, ఓటుకు నోటు దొంగ మొదలైన మాటల ప్రయోగంతో అక్రోశాలు, ఉక్రశాలు వ్యక్తం చేస్తున్నారు. ఇరుపక్షాల మాటల తీరు, స్వతంత్ర సంస్థల విచారణలు ఇవ్వన్నీ హులక్కి అవుతాయా!అనే అనుమానాలకు తావిస్తోంది. సి ఏం రేవంత్ రెడ్డి కెసిఆర్ అండ్ కో తో డబ్బుల ఒప్పందం చేసుకున్నారు అనే ఆరోపణలు కూడా వినపడుతున్నాయి. అవన్నీ రాజకీయ ఆరోపణలు గానే మిగిలి పోతాయి కావొచ్చు అనే విమర్శలు వస్తున్నాయి.. ప్రజలు ఏ నమ్మకంతో కాంగ్రెస్ పట్టం కట్టారో అటువైపు చర్యలు తీసుకోవడం లో ఆలస్యం చేస్తే కాంగ్రెస్ కే నష్టం అని ప్రజల అభిప్రాయాలు గా తెలుస్తోంది.

## ఎఫ్ఆర్ఎస్ విధానంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు నమోదు చేయాలి

**హనుమకొండ బాసిత్ నగర్ పాఠశాల, ఎంఆర్సీ, భవిత కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**



హన్మకొండ, జూలై 08

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు నమోదును ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం-ఎఫ్ఆర్ఎస్ విధానంలో తప్పనిసరిగా చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లోని బాసిత్ నగర్ ఉన్నత పాఠశాల, వడ్డేపల్లి లోని మండల రిసోర్స్ సెంటర్ (ఎంఆర్సి), భవిత కేంద్రం(ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రం)ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాసిత్ నగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు, ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల ముఖ గుర్తింపు నమోదు, పాఠ్య, రాత పుస్తకాలు, యూనిఫాం ల గురించిన వివరాలను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండుతున్న వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. మెనూ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంట చేసేందుకు గ్యాస్ కనెక్షన్ తీసుకున్నారా అని నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతులను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు తప్పనిసరిగా విద్యార్థుల నమోదు ఎఫ్ ఆర్ ఎస్ విధానంలో చేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. అనంతరం వడ్డేపల్లి లోని మండల విద్యా వనరుల కేంద్రం ( ఎంఆర్సి), ప్రత్యేక అవసరాల గల పిల్లల వనరుల కేంద్రం.. భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఎమ్మార్సీలో పనిచేస్తున్న సీఆర్పీల గురించిన వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు, కావాల్సిన వనరులు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ వివరాలను ఎంఈవో నెహ్రూ, సీఆర్పీలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మార్సీలో విధులు నిర్వహిస్తున్న




సీఆర్పీలు ప్రభుత్వ పాఠశాలలల్లోని విద్యార్థుల హాజరు నమోదు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ గురించిన వివరాలను విద్యాశాఖ ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ల వారిగా ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆ కేంద్రంలోని విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజనం, ఆరోగ్యపరమైన విషయాలు, కేస్ డైరీ నమోదు గురించి కలెక్టర్ హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిత కేంద్రంలోని చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. భవిత కేంద్రం చిన్నారుల వివరాల కేసు డైరీ నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మావోయిస్టుల దుశ్చర్య

**ఐఈడి బాంబు పేలి ఇద్దరు సైనికులకు గాయాలు**

చర్ల, జులై 08



తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలోని అవపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో మావోయిస్టులు మరోసారి భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకుని భారీ ఐ ఈ డి పేలుడుకు పాల్పడ్డారు. ఈ సంఘటన మంగళవారం ఉదయం సి ఆర్ పీ ఎఫ్ 229 బెటాలియన్ సైనికులు గస్తీకి వెళ్లినప్పుడు జరిగింది.సమాచారం ప్రకారం, జవాన్లు తిమాపూర్-ముర్ధోండా రహదారిపై ఆర్ ఎస్ ఓ విధుల్లో ఉన్నారు. ఈ సమయంలో, దుర్గా ఆలయం సమీపంలో నక్సలైట్లు అమర్చిన ఐ ఈ డి పేలింది, దీని కారణంగా ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు తర్వాత, గాయపడిన సైనికులకు వెంటనే ముర్ధొండలోని భద్రతా దళాల శిబిరంలో ప్రథమ చికిత్స అందించారు. దీని తరువాత, మెరుగైన చికిత్స కోసం వారిని బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు, ప్రస్తుతం వారు అక్కడ చికిత్స పొందుతున్నారు.ఈ సంఘటన జరిగిన వెంటనే భద్రతా దళాలు సంఘటనా స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆ ప్రాంతాన్ని మొత్తం చుట్టుముట్టి, గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఆ ప్రాంతంలో దాక్కున్న మావోయిస్టులను వెతకడానికి వీలుగా అదనపు బలగాలను కూడా అక్కడికి పంపారు.ఈ ప్రాంతం గతంలో కూడా నక్సల్ కార్యక లాపాలకు సున్నితంగా పరిగణించబడింది.మావోయిస్టు లు తిమాపూర్ ముర్ధోండా రహదారిపై భద్రతా దళాలు గతంలో అనేకసార్లు లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ ప్రాంతంలో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ ని కొనసాగిస్తున్నాయి.

## వేల్పుల రత్నంకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

**ఘన సన్మానం**



హుజురాబాద్, జూలై 08

సామాజిక రంగానికి చేసిన విశేష సేవలకు గాను వేల్పుల రత్నంకు ప్రతిష్టాత్మక లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు లభించింది. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ఖాసీం చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా వేల్పుల రత్నంను పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఎ ఎం సి మాజీ డైరెక్టర్, అంబేద్కర్ కమిటీ మాజీ చైర్మన్ ఎండీ ఖలీద్ హుస్సేన్, పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్దన్, వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ బర్మావత్ రమా యాదగిరి నాయక్, పూలే కమిటీ మాజీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, బి సి ఆజాద్ రాష్ట్ర కార్యదర్శి రావుల రాజేష్, సోషల్ మీడియా కన్వీనర్, యునైటెడ్ ఫోరం ఫర్ అర్ టి ఐ జిల్లా ప్రచార కార్యదర్శి లక్ష్మణమూర్తి తులసి ఉన్నారు.ఈ సందర్భంగా వక్తలు వేల్పుల రత్నం సామాజిక సేవలను కొనియాడారు. ఆయన సేవలు సమాజానికి ఎంతో స్ఫూర్తినిచ్చా యని, భావితరాలకు మార్గదర్శకం గా నిలుస్తాయని పేర్కొన్నారు.

## మాజీ ఎంపీపీ కన్నుమూత

చిగురుమామిడి, జులై 08



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ వేముల వెంకటరాజం మంగళవారం రోజున గుండె పోటుతో తుది శ్వాస విడిచారు.ప్రజాప్రతినిధిగా సేవలందించి మన నుండి దూరమవడం బాధాకరం. నిస్వార్థంగా ఇందుర్తి మాజీ సర్పంచ్ గా, చిగురుమామిడి ఎంపీపీగా ఎనలేని సేవలు అందించిన వెంకటరాజం కి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన సిపిఐ, బిజెపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు.పాల్గొన్నారు.

## అన్ని భాషలూ జాతీయ భాషలే

**ఒకే భాషను బలవంతంగా రుద్దటాన్ని మేం సమర్థించం: ఆర్ఎస్ఎస్**

**న్యూఢిల్లీ, జూలై 8:** మహారాష్ట్రలో భాషలపై వివాదం నెలకొన్న నేపథ్యంలో దేశంలోని భాషలన్నీ జాతీయ భాషలేనని ఆరెస్సెస్ స్పష్టం చేసింది. ఒకేభాషను బలవంతంగా అమలు చేయడాన్ని సమర్థించేది లేదని ప్రకటించింది. ఇటీవల జరిగిన ఆర్ఎస్ఎస్ సమావేశంలో ఈమేరకు పేర్కొంది. మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో హిందీ అమలుపై వివాదాలు నెలకొన్న నేపథ్యంలో ఈమేరకు స్పష్టతనిచ్చింది. జాతీయ నూతన విద్యావిధానం (ఎన్ఈపీ)లో భాగమైన మూడు భాషల ఫార్ములా నుంచే ఈ వివాదం మొదలైంది. ఎన్ఈపీ ద్వారా హిందీని బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాగా మహారాష్ట్రలో ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో ఈ మూడు భాషల ఫార్ములాకి సంబంధించి జారీ చేసిన రెండు ఆదేశాలను అక్కడి రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాల్సి వచ్చింది.